విశాలాంధ్ర
విశాఖపట్నం
ఆదివారం 24, ఆగస్టు 2025

విశాఖ పోర్టు ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: జాతీయ అంతరిక్ష దినోత్సవం 2025ను విశాఖపట్నం పోర్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంలోని క్వీన్ మేరీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు పాల్గొని, అంతరిక్ష అన్వేషణపై ఆసక్తి పెంపొందించుకోవడానికి ప్రేరణ పొందారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థినులు అంతరిక్ష శాస్త్రం, అన్వేషణపై అవగాహన పెంచేందుకు ప్రమాణం చేశారు. భారతదేశం అంతరిక్ష పరిశోధన మరియు ఆవిష్కరణల దిశగా వేగంగా పురోగమిస్తున్న ఈ సమయంలో, విద్యార్థులను శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ వివరాలను పోర్ట్ కార్యదర్శి వేణుగోపాల్ మీడియాకు అందజేశారు.

పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఋతుపవనాల సందర్భంగా వర్షాకాలంలో సంభవించే ఇబ్బందులను ఎదుర్కొనేందుకు, వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు భాగస్వామ్యం కావాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లతో కలసి సింహాచలం దేవస్థానం పుష్కరిణి కోనేరు ఆవరణలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ వ్యాధుల నివారణపై ప్రత్యేక కార్యాచరణగా ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తద్వారా సీజనల్ వ్యాధులు సంభవించకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజలు భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా "మన ఆరోగ్యం- మన బాధ్యత "అనే నినాదంతో ప్రజలందరూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో పాల్గొని భాగస్వామ్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రినాధరావు, కార్పొరేటర్ పి.వి. నరసింహం, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, యుసిడి- ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం.సత్యవేణి, జోనల్ కమిషనర్ బి.హేమవతి, డిడిహెచ్- ఎం.దామోదరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్, ఏసిపి రామలింగేశ్వర రెడ్డి, సహాయక వైద్యాధికారి అప్పలనాయుడు, బయాలజిస్ట్ సాంబమూర్తి, సానిటరీ సూపర్వైజర్ వెంకటరమణ, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి కోఆర్డినేటర్ సుధీర్ పాల్గొన్నారు.

భీమిలి: స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసి వర్షాకాలం పరిశుభ్రత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తదుపరి కళాశాల ఆవరణలో శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్స్, ఎన్‌సిసి కేర్ టేకర్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: పెదగంట్యాడలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని మంచినీటిపై మూతలు ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ బాబు, వైద్యాధికారి పి.హేమలత, కెమిస్ట్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణ అధికారి తనకాల సత్యనారాయణ, నాగభూషణం, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు నడుపూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, ట్వింకిల్ విద్యానికేతన్ విద్యార్థులు, గాజువాక మలేరియా యూనిట్ సత్యనారాయణ, నూకరాజు, బిఎస్ఎస్ఎన్ రాజు, జగదాంబ, శ్రీనివాసరావు, మలేరియా యూనిట్స్ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం అధికారులు, సిబ్బంది "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా సింహాచలంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ ప్రాంగణం సింహగిరి పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహించింది. ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, శానిటేషన్ విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి పంతం శ్రీనివాస్, ఇతర ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారులు కంచి మూర్తి, త్రిమూర్తులు, సత్యవాణి, ఆఫీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సుధాకర్ రెడ్డి మృతి పట్ల సీపీఐ సంతాపం

విశాలాంధ్ర - విశాఖ: సీపీఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సీపీఐ విశాఖ జిల్లా సమితి తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. అల్లిపురంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం. పైడిరాజు, జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి పార్టీ విద్యార్థి, యువజన విభాగాల నాయకుడిగా పనిచేశారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, సహాయ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని అన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని నష్టమని అన్నారు. విద్యార్థి దశ నుండి మరణించే వరకూ వామ పక్ష భావాలతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, కె.సత్యాంజనేయ, ఆర్.శ్రీనివాసరావు, ఎన్.నాగభూషణరావు, సీఎన్. క్షేత్రపాల్, కె.వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని సీపీఐ నేతలు స్పష్టం చేసారు. పెదగంట్యాడ పోతినసన్యాసి రావు భవన్లో సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ పెదగంట్యాడ సీపీఐ కార్యదర్శి పెదపూడి దుర్గారావు అధ్యక్షతన జరిగింది. తొలుత సీపీఐ నేతలు సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్, కె.పోతయ్య, సీనియర్ నాయకులు పల్లేటి పోలయ్య, ఎల్లేటి శ్రీనివాస్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి రెండుసార్లు నల్గొండ లోక్ సభ నుంచి ఎన్నికయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలయ్య, పెదపూడి దుర్గా రావు, జి.ఆనంద్, ఎల్లేటి శ్రీనివాస్, పోతయ్య, కె.మాధవ రావు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలకు ఒంగోలు వెళ్లిన విశాఖ జిల్లా ప్రతినిధులు

విశాలాంధ్ర - విశాఖ : ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలకు విశాఖ నుంచి ప్రతినిధులు శనివారం రైలులో బయలుదేరి వెళ్లారు. 25వ తేదీ వరకు మహాసభలు జరుగుతాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం.పైడిరాజు, జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన అంశాలపై మహాసభల్లో చర్చించి, పోరాటాల కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు, బీచ్ రోడ్డులో విలువైన భూములను లులూ సంస్థకు కట్టబెట్టడంపై చర్చిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా విశాఖ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించలేదని విమర్శించారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో లేదని, మౌలిక సదుపాయాల కల్పన అంతంతమాత్రంగా ఉందని విమర్శించారు. పేదలకు రెండు సెంట్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని, లబ్దిదారులకు ఇళ్లను అప్పగించాలని కోరారు. విశాఖలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలని, ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు కె.సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, కె.సత్యాంజనేయ, ఆర్.శ్రీనివాసరావు, కె.వనజాక్షి తదితరులు ఒంగోలు వెళ్లారు.

యువకునిపై కత్తితో దాడి

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: విశాఖ తూర్పు ఆరిలోవ జీవీఎంసీ 13వ వార్డు శ్రీకాంత్‌నగర్ జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో ఉంటున్న బొట్ట పృథ్వీరాజ్‌పై ప్రసాద్ అనే యువకుడు కత్తితో దాడి చేశాడు. పృథ్వికి వీపుమీద తీవ్రమైన గాయమైంది. వెంటనే స్థానిక ప్రజలు ఆరి లోవ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ వై.కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలి పారు. బొట్ట పృథ్వీరాజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిందితుడు మేడ ప్రసాద్‌పై కేసు నమో దు చేశామని నిందితుని కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

అప్పన్నను దర్శించుకున్న మేయర్ పీలా

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అర్చక స్వాములు, వేద మంత్రోచ్చారణలతో, నాదస్వర వాద్యాలతో, వేదమంత్రోచ్చారణలతో స్వాగతం పలికారు. ముందుగా మేయర్ ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తరువాత స్వామివారి శేష వస్త్రాన్ని అందజేసి సత్కరించారు. అనంతరం సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

సాయి గణపతిలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్‌లో గడిచిన రెండు రోజులుగా విద్య వ్యక్తిత్వ వికాసంపై ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చదువు పట్ల, ప్రవర్తనలో ఉన్న భయాన్ని పోగొట్టి వ్యక్తిగత వికాసం పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థి దశలో కాలానికి అనుగుణంగా వారి సృజనాత్మకత వెలికి తీయగలిగితే అద్భుతాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యల్.మహేశ్వరరావు, విభాగతిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

పివిఎస్ మాధవ్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పెందుర్తి: అనకాపల్లిలో సెప్టెంబర్ 8న జరగబోయే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారథ్యంలో శోభాయాత్ర విజయవంతం చేయాలని అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పెందుర్తి నియోజకవర్గం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, బిజెపి 95, 97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో బిజెపి పదాధికారులు, కార్యకర్తలు, అభిమానులతో ముఖ్య సమావేశం చినముషిడివాడలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారథ్యం శోభాయాత్ర విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గొర్లి రామునాయుడు, బాలసుబ్రహ్మణ్యం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్, బిజెపి 95,97వ వార్డుల సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లా పరిధిలో చేపట్టనున్న విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు, సాధారణ రైల్వే లైన్ల విస్తరణ, ఇతర పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ, ఇతర పనుల్లో జోరు పెంచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో మెట్రో రైల్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, ఇతర అవసరాలకు కోసం చేపట్టాల్సిన భూసేకరణ, నోటిఫికేషన్ల జారీ, మెట్రో రైల్ స్టేషన్ పాయింట్లలో మార్పులు, చేర్పులు, ఇతర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. విశాఖ-గోపాలపట్నం 3, 4వ లైన్, పెందుర్తి-సింహాచలం నార్త్ స్టేషన్ మధ్యలో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ నిర్మాణం, వడ్లపూడి జంక్షన్, గాజువాక-కణితి రోడ్డు, దువ్వాడ-సింహాచలం లైన్ల మధ్యలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి ప్రాజెక్టుల పనులకు ఇబ్బంది లేకుండా తాగునీటి పైప్ లైన్లు, డ్రెయినేజీ లైన్లు, విద్యుత్ లైన్లను మార్చాల్సి ఉందని పేర్కొన్నారు. కాలపరిమితిని దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని హితవు పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్.భవానీ శంకర్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు పి.శ్రీలేఖ, సంగీత్ మాథుర్, ప్రత్యేక ఉప కలెక్టర్ సుధాసాగర్, మెట్రో ప్రాజెక్టు అధికారులు, పలువురు తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి
ఎంఎస్ఎంఈ పార్కు వద్ద రైతుల ఆందోళన

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో నాలుగు రోజులుగా కృష్ణాపురం గ్రామ రైతులు 60 మంది తమ భూములకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ వారు భూములో గంట వేసి వంటవార్పు కార్యక్రమాన్ని భీమిలి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాలను ఎత్తివేయాలని మండల రెవెన్యూ సిబ్బంది, పద్మనాభం పోలీసులు ఆ రోజుకు రెండు మూడుసార్లు శిబిరము వద్దకు వచ్చి శిబిరాన్ని ఎత్తివేసి పద్మనాభం తహశీల్దార్ కార్యాలయానికి రావాలని ఆదేశించారు. దీనికి రైతులు గ్రామంలోని తప్పనిసరిగా గ్రామ సభ పెట్టి రైతుల ఆమోదం గ్రామ పెద్దలు ఆమోదం తీసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు. రైతులను 60 70 సంవత్సరాల నుండి మొక్కలు పెంచి ఫల సాయం వచ్చేసరికి భూ సేకరణ పేరుతో మా భూములను అన్యాయంగా తీసుకోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ భూమిపై నష్టపరిహారాన్ని చెల్లించి మా జీవనోపాధికి సహకరించాలని కోరుతున్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొమ్మాది: స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ప్రభుత్వం ఈ పథకం వలన ఆటో రిక్షా కార్మికులను ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఐటీయూ అనుబంధ విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం కోరింది. శనివారం ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కొమ్మాది జంక్షన్ నుండి రైతు బజారు, మధురవాడ వంతెన క్రింది నుండి జీవీఎంసీ జోనల్ 2 కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జోన్ ప్రధాన కార్యదర్శి పి.రాజు కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు గత ప్రభుత్వం 10 వేలు రూపాయలు ఇచ్చేదని తమ ప్రభుత్వం వస్తే 20 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. ఆటో కార్మికుల పట్ల వివక్ష పూరితంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల నుండి అనేక రూపాల్లో ఆదాయం పొందుతున్న ప్రభుత్వం ఆటో రిక్షా కార్మికులకు మాత్రం ఏమి చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.చిన్నారావు, నాగేశ్వరరావు, రాము, ఎస్.ప్రసాద్, దుర్గారావు, సంతోష్, పాల్గొనారావు, సూరిబాబు, గౌతమ్ పాల్గొన్నారు.

జన్యుపరిజ్ఞానంపై వైద్యులకు గీతంలో సి.ఎమ్.ఇ. కార్యక్రమం

విశాలాంధ్ర - మధురవాడ: మానవ జన్యు పరిజ్ఞానంపై వైద్యులకు సమగ్ర అవగాహన కలిగించడానికి గాను గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) అనాటమీ విభాగం ఆధ్వర్యంలో "జీన్స్, ఆకృతి లోపాలు అనే అంశంపై కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 21 వైద్య కళాశాలల నుంచి పెద్ద ఎత్తున వైద్యులు హాజరయ్యారు. అలాగే వివిధ సంస్థల అధిపతులు, ప్రొఫెసర్లు, వైద్య విద్యను అభ్యసిస్తున్న పీజీ, అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిమ్సర్ ప్రో వైస్ చాన్సలర్ డా. బి.గీతాంజలి, డీన్ డా. ఎస్.పి.రావు, ఎన్.ఆర్.ఐ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డా. సుధాకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జన్యుపరమైన విజ్ఞానా నికి సంబంధించిన క్లినికల్ అనువర్తనాలపై వైద్య నిపుణుల పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు, ముఖ్యంగా నిర్ధారణ ఖచ్చితత్వం, నైతిక నిర్ణయాలు, రోగి కేంద్రిత సంరక్షణపై దృష్టి సారించడానికి నిరంతర వైద్య విద్య ఉపయోగ పడుతుం దన్నారు. కార్యక్రమంలో జిమ్సర్ అనాటమి విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. శ్యామ్యూల్ ఫ్రాంక్ స్టీఫెన్, హైదరాబాద్‌కు చెందిన సి.డి. ఎఫ్.డి. (సెంటర్ ఫర్ డి.ఎన్.ఎ. ఫింగర్ ప్రింటింగ్ అండ్ దయాగ్నస్టిక్స్)సైటోజెనటిసిస్ట్ డా. ఉషా దత్తా, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ క్యాన్సర్ బయాలజీ ల్యాబ్ ప్రొఫెసర్ మళ్ళ రామారావు, హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు చెందిన హిమటోపథాలజిస్ట్ డా. అనుమేహా చతుర్వేది, సి.డిఎఫ్.డి. దయాగ్నోస్టిక్స్ విభాగాధిపతి డా. అశ్విన్ దలాల్, అనాటమీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. పద్మిని మిశ్రా, థెర్మో ఫిషర్ కంపెనీకి చెందిన చైతన్య వేగి పాల్గొన్నారు.

పాలనలో విఫలమైన కూటమి
- శాసనమండలి విపక్ష నేత బొత్స

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పరిపాలనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. శనివారం విశాఖలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు క్రియాశీలక కార్యకర్తలు యదేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. మంత్రుల అవినీతిపై చర్యలు తీసుకోవడానికి చంద్రబాబు నాయుడు వెనుకాడుతు న్నారన్నారు. అర్హత ఉన్న వికలాంగుల పెన్షన్ తొలగింపు అన్యాయం అని, బాధితులకు వైసీపీ అండగా ఉంటుందన్నారు. పెన్షన్ పునరుద్ధరణకు బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. విశాఖ ఉక్కు పరిరక్షణే వైసీపీ ధ్యేయం అని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ఉక్కు పరిరక్షణకై పోరాటం సాగిస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కలసి వచ్చే పార్టీలు, మేధావులు, కార్మిక సంఘాలతో ఉద్యమం చేస్తామని ప్రకటించారు. త్వరలోనే కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు అమ్మేదెవరు, కొనేదెవరన్న కేంద్రమంత్రి ఎక్కడా కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. సమావేశంలో శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, కుంభా రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల విలీన ప్రతిపాదనలపై ప్రజాగ్రహం..!

- ఎమ్మెల్యే, కమిషనర్లకు వినతుల నివేదన
- ఈ ప్రతిపాదనలు వెనక్కు తీసుకుంటాం
- భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పల్లా
- సర్దుమణిగిన తిరుగుబాటు

విశాలాంధ్ర - గాజువాక/ అగనంపూడి: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జోన్ 6, 8ల నడుమ విలీన ప్రతిపాదనలు ప్రజాగ్రహానికి గురి చేశాయి. జోన్ 6లో ఉన్న 79వ వార్డును, పెందుర్తి జోన్ 8లో చేర్చాలని వచ్చిన విలీన ప్రక్రియపై తీవ్ర వ్యతిరేకతలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో వార్డుల విలీన ప్రతిపాదనలు వెనక్కు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శనివారం 79వ వార్డు జనసేన అధ్యక్షుడు మేడిశెట్టి విజయ్ నేతృత్వంలో తీవ్ర వ్యతిరేకతలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లకు, దీని మూలంగా తలెత్తే సమస్యలను వివరించే ప్రయత్నం చేశారు. ఈ మేరకు ఓ వినతి పత్రం కూడా ప్రజల తరఫున అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పందిస్తూ ఈ విలీన ప్రతిపాదనలు వెనక్కు తీసుకునేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో విలీన ప్రతిపాదనలను 38వ అంశంగా తీసుకువస్తున్న సమయంలో, మరలా స్థానిక ప్రజల నుంచి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధుల నుంచి వినతులు సేకరించి శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు లెటర్‌తో విలీన ప్రతిపాదనను నిలిపివేసేలా చర్యలు తీసుకోవడానికి వినతి పత్రాలను కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ కేతన్ గార్గ్‌లకు ఇస్తూ స్థానిక ప్రజల ఇబ్బందులను, అభిప్రాయాలను వివరించడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున 79, 85 వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.294/2019 in O.S.136/2011

Between:
Between:
Bhumireddy Rami Reddy ...Petitioner/2nd Defendant
And
Smt. Peri Uma Sharma & 2 others ...Respondents

NOTICE

To,
R-7/D-1: **Sri Peri Satya Prasad Rao @ Satya Sai Sudha Prasad Chowdary**, S/o. Late Venkata Rama Sharma, Hindu, aged 69 years, R/at D.No.32-2-1, Natayyapalem, BHPV Post, Visakhapatnam

Please take notice that the above named petitioner has filed the above I.A.294/2019 in O.S.136/2011 for stay of execution of set aside the exparte decree dated 03-05-2019. As per the orders of the Hon'ble Court dt.05-08-2025, the petitioner hereby serving notice upon you by way of paper publication. The matter is posted to **09-09-2025** at **10:30 A.M** for your appearance either in person or through your Advocate, failing which the petition will be heard and decided in your absence.

VYDYULA RAVINDRA PRASAD
VYDYULA VENKATA SAKETH ROY
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.295/2019 in O.S.136/2011

Between:
Bhumireddy Rami Reddy ...Petitioner/2nd Defendant
And
Smt. Peri Uma Sharma & 2 others ...Respondents

NOTICE

To,
R-7/D-1: **Sri Peri Satya Prasad Rao @ Satya Sai Sudha Prasad Chowdary**, S/o. Late Venkata Rama Sharma, Hindu, aged 69 years, R/at D.No.32-2-1, Natayyapalem, BHPV Post, Visakhapatnam.

Please take notice that the above named petitioner has filed the above I.A.295/2019 in O.S.136/2011 for set aside the exparte decree and judgment dated 03-05-2019. As per the orders of the Hon'ble Court dt.05-08-2025, the petitioner hereby serving notice upon you by way of paper publication. The matter is posted to **09-09-2025** at **10:30 A.M** for your appearance either in person or through your Advocate, failing which the petition will be heard and decided in your absence.

VYDYULA RAVINDRA PRASAD
VYDYULA VENKATA SAKETH ROY
Advocates, Visakhapatnam.

అలరించిన సంగీత విభావరి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: విశాఖ పాటల ప్రేమికుల మిత్రులు, స్నేహాంజలి ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సినీ సంగీత విభావరి, నృత్యప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రా యూనివర్సిటీ మాజీ వీసీ,సెంచురిన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఆచార్య జి ఎస్ ఎన్.రాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త డి.జై భరత్, నిర్వాహకులు త్యాగరాజన్ అంతర్జాతీయ ఇంద్రజాలికులు బి. ఎన్.రెడ్డి ని ఘనంగా సత్కరించారు. గాయనీ, గాయకులు జ్యోతి, మాధవీలత,గుదే అంబిక, అరుణ, హర్షిణి, ఉమాభూషణ్, మజ్జి దేవరాజ్, బ్రహ్మాజి, బాలాజి వర్మ, శశిభూషణ్ ఆలపించిన సినీ గీతాలు ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు. వాఖ్యాతగా రూపవాణి వ్యవహరించారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ పోరాటం

శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స

విశాలాంధ్ర – విశాఖ సిటీ: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి పోరాటం చేస్తుందని శాసనమండలి ప్రతివక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. శనివారం విశాఖలోని తన క్యాంపు కార్యాలయంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు కేకే రాజు అధ్యక్షతన నిర్వహించిన సమన్వయకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా నాటి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అడ్డుకున్నారన్నారు. 2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడిన టీడీపీ, బిజెపి, జనసేన పార్టీ నేతలు విశాఖ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూస్తామని ప్రగల్భాలు పలికి నేడు అధికారంలోకి రాగానే ప్రైవేటీకరణకు ముందడుగు వేస్తున్నారని ధ్వజమెత్తారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న కూటమి ప్రభుత్వ చర్యలను ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీ నాయకులను, కార్మిక సంఘ నాయకులను, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులతో కలిసి త్వరలో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, కుంభ రవి బాబు, మాజీ శాసన సభ్యుల తైనాల విజయ కుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, మాజీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

29న ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ రాక

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ఈ నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ రానున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విశాఖ నగరంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు ఎయిర్ పోర్టుకు చేరుకొని అక్కడ నుండి నోవాటెల్‌కు వెళ్తారు. అక్కడ జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. అనంతరం పర్యాటక శాఖకు సంబంధించిన డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, వీఎమ్మార్డీఏలో ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శాప్ నిర్వహించిన అమరావతి చాంపియన్ షిప్ కప్ ఫైనల్ పోటీలలో విజేతలకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు. అనంతరం ప్రో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారు. గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే తెలుగు అధికార భాషా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నుండి బయలుదేరి ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

ఈ మేరకు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ముఖ్యమంత్రి పర్యటించే ప్రదే శాలను శుక్ర, శనివారాలలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై వీఎమ్మార్డీఏ కమీషనర్ విశ్వనాదన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, టూరిజం, ఆంధ్రా యూనివర్సిటీ అధికారులతో కలక్టర్ ఛాంబరులో శనివారం జరిగిన సమావేశంలో చర్చించారు.

కూటమి ఉపరాష్ట్రపతి ఎన్‌డీఏ అభ్యర్థిని ఓడించాలి



విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: దేశంలో పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే దిశగా బిజెపి కేబినెట్ నిర్ణయం తీసుకుందని, అందులో విశాఖ స్టీల్‌ప్లాంట్ కూడా ఒకటని, అప్పుడు రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉందని, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మి ప్లాంట్‌ని కాపాడుకోవాలి అన్నారని కాంగ్రెస్ నాయకులు ప్రియాంక దండి గుర్తు చేశారు. అధికారం కోల్పోయాక వైసీపీ నాయకుడు శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్టీల్‌ప్లాంట్ ఉద్యమంలో కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని చెప్తారు, వైసీపీ కి చెందిన కార్పొరేటర్లు కౌన్సిల్ లో స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం చేస్తునట్టు నటిస్తున్నారని, ఇది వైసీపీ రాజకీయ ఉనికి కోసం చేస్తున్న పోరాటమన్నారు. వైసీపీకి చిత్త శుద్ధి ఉంటే వచ్చే నెలలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏన్ డి ఏ కూటమి అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వెయ్యాలని ప్రియాంక దండి సవాలు విసిరారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా ప్రస్తుత టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్ష చేసారని ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ని గాలికి వదిలేసారని, టీడీపీ కూటమి జీవీఎంసీ కౌన్సిల్ లో స్టీల్ ప్లాంట్ పై తీర్మానం చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఆ తీర్మానం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే ఈ తీర్మాన నాటకం ఆడుతున్నారని ఆమె విమర్శించారు. జనసేనాని పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ గేట్ వద్ద భారీ బహిరంగ సభ పెట్టి నాకు అధికారం ఇవ్వండి స్టీల్ ప్లాంట్ నేను కాపాడతాను అని చెప్పి ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రియాంక ప్రశ్నించారు. టీడీపీ, వైసీపీ, జనసేన గల్లీలో నాటకాలు మాని చిత్త శుద్ధి ఉంటే వచ్చే నెల ఢిల్లీలో జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డీఏ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేయండి అని ప్రియాంక పిలుపునిచ్చారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరిస్తే భారీ ఉద్యమం

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: విశాఖ ఉక్కు పరిశ్రమని ఈఓఐ(ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్) పేరుతో మోడీ ప్రభుత్వ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లా కార్మిక, ప్రజా సంఘాల జెఎసి రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో సిపిఐ అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో కార్మిక, ప్రజా సంఘాలు విశాఖ ఉక్కును ఈఓఐ ప్రైవేటీకరణను ఖండిస్తూ ప్రైవేటీకరణకు దీనికి వ్యతిరేకంగా భారీస్థాయిలో ఉద్యమం చేస్తామని ప్రకటించాయి. ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ జిల్లా కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం 46 కీలక డిపార్టుమెంట్స్‌ను ప్రయివేటీకరణ చేయడం కోసం సిద్ధమయింది. అందుకు సెప్టెంబరు 9లోపు బిడ్లు వేయాలని స్టీల్‌ప్లాంట్ జనరల్ మేనజర్ ద్వారా ప్రకటన జారీ చేసింది. ఈఓఐ అనేది ప్రైవేటీకరణకు ప్రతిరూపం. ఈఓఐ ద్వారా కీలక విభాగాలలో బడా ప్రైవేట్ సంస్థలను రంగంలోకి దించుతారన్నారు. కూటమి ప్రభుత్వానికి, కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా వుండే సంస్థలకు కట్టబెడతారని ఆరోపించారు. వెంటనే ప్రైవేటీకరణ ఆపాలని ,తొలగించిన 5000 మంది కాంట్రక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేది నుండి ప్రభుత్వరంగ, ప్రైవేట్‌రంగ సంస్థల వద్ద నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, వైఎస్ఆర్‌టియు ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జీ నాయకులు పి.వి.సురేష్, ఆర్.అనిల్‌కుమార్, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకులు నాగభూషణం, ఏపిఎఫ్‌టియు నాయకులు దేవ, ఎఐసిటియు నాయకులు కె.శంకర్‌రావు, సిఎఫ్‌టియుఐ నాయకులు డి.శ్రీనివాసురావు, రైతుసంఘం నాయకులు నాయినిబాబు, కెవిపిఎస్ నాయకులు సుబ్బన్న, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ప్రధాన కార్యదర్శి దేముడమ్మ, ఐద్వా నాయకులు బి.ఈశ్వరమ్మ, బి.పద్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యు.ఎస్.ఎన్.రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె.నాయుడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్, సిఐటియు నాయకులు పి.పైడిరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 5,6వ తేదీల్లో ఫుడ్ ఫెస్టివల్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ సెప్టెంబర్ ఐదు, ఆరు తేదీల్లో విశాఖలోని బీచ్ రోడ్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేదింర్ ప్రసాద్ తెలిపారు. పర్యాటకశాఖ, టూర్స్ అండ్ ట్రావెల్స్, హెూటల్స్ యూనియన్ సంయుక్తంగా ఉత్తరాంధ్ర సాంప్రదాయ వంటకాలు, దేశవ్యాప్తంగా ఉన్న రుచులు, అంతర్జాతీయ స్థాయిలోని ఫుడ్స్ ఈ ఫుడ్ ఫెస్టివల్లో ఉంటాయన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలోని 30 స్టార్ హెూటల్స్ ఈ ఫెస్టివల్లో భాగస్వామ్యం అవుతాయి అన్నారు .ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. బీచ్ రోడ్ లోని వీఎంఆర్డీఏ ఎంజీఎం పార్క్ లోని బీచ్ నానుకొని ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందన్నారు. ప్రవేశం ఉచితమని చెప్పారు. టూరిజం శాఖకు ఐదు లక్షల నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. ఫుడ్ ఫెస్టివల్ భాగస్వామ్యమైన వివిధ సంస్థలు 15 లక్షలు వరకు ఖర్చు చేస్తాయన్నారు. నూతన ఫుడ్ ఎక్స్పీరియన్స్ తో పాటు ఉత్తరాంధ్రలో పేరుపొందిన, వారసత్వంగా వస్తున్న రుచులను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేయాలని ఉద్దేశంతో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తారన్నారు. ఆర్గానిక్ ఫుడ్ స్టాల్స్ కూడా ఉంటాయి అన్నారు. వైజాగ్ బ్రాండ్ ఇమేజ్ ను ప్రమోట్ చేసే ఉద్దేశంతో పర్యాటక పరంగా ప్రోత్సహించేందుకు వివిధ కల్చరల్ ప్రోగ్రామ్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అప్పుఘర్ వద్ద గల యాత్రినివాస్ కూడా అందుబాటులోకి వచ్చిందని, రూములు రెస్టారెంట్ ఉన్నాయని చెప్పారు.

సమాచార శాఖలో స్వచ్ఛతా కార్యక్రమాలు

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, సెట్విస్ కార్యాలయాల్లో శనివారం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఉప సంచాలకులు కె.సదారావు, సహాయ సంచాలకులు డి.రమేష్, సెట్విస్ సీఈవో సత్యనారాయణ సారథ్యంలో అధికారులు, సిబ్బంది పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. ఆగస్టు నెల థీమ్ వర్షాకాలం పరిశుభ్రతకు అనుగుణంగా కార్యాలయ ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లారు. విద్యుత్ పరికరాలకు మరమ్మతులు చేపటారు. వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించి కొత్తవాటిని అమర్చారు. అనంతరం సమాచార శాఖ ఉప సంచాలకులు, ఎస్.ఐ.సి. ఏడీ కార్యాలయం, సెట్విస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అంతా ఒకచోట చేరి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కె. సదారావు, ఏడీ డి. రమేష్, సెట్విస్ సీఈవో పీవీఎన్ సత్యన్నారాయణ, సూపరింటెండెంట్ ఎస్.ఎస్. సుధాకర్, డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏపీఆర్వో శ్రీనివాసరావు, ఏవీఎస్ వెంకటరావు, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలభైరవుడికి పోలాల అమావాస్య

విశాలాంధ్ర – పెదగంట్యాడ: పోలాల అమావాస్య సందర్భంగా మహాభిషేకం, క్షీరాభిషేకాలు అన్న ప్రసాదం వితరణ జరిగింది. జీవీఎంసీ పరిధి 64వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి పొలాల అమావాస్య సందర్భంగా మహాభిషేకం క్షీరాభిషేకం, ప్రత్యేక హెూమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు. కాలభైరవుడికి అభిషేకం హెూమంలు చేయడం వలన మన పితృదేవుళ్లకు మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డి. నాగరాజు,ఉషారాణి, అరుణ, కాంతమ్మ, పైడితల్లి, స్వాతి, సావిత్రమ్మ, లక్ష్మమ్మ, చిన్నమ్మలు, జి.కుమారి,కె.భవాని, రూపా దేవి, జి. పద్మ, సత్యవతి, ఆదారి లక్ష్మి పాల్గొన్నారు.

అవినీతిపరుడికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి: జగన్ మురారి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: అవినీతిపరుడికి బీజేపీ అందలం ఎక్కిస్తుందని, జనసేన పార్టీ 22వ వార్డ్ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ గతంలో ఆడారి ఆనంద్ సంస్థ విశాఖ డైరీలో పెద్ద ఎత్తున నగదు బదిలీ జరిగిందని, అవినీతి ఆరోపణలు చేసారని కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ స్పీకర్ ఆధ్వర్యంలో కమిటీ కూడా వేశారని తరువాత ఆడారి ఆనంద్ వైసీపీ నుండి బీజేపీలోకి చేరగానే ఆ విషయం పూర్తిగా కనుమరుగపోయిందని జగన్ మురారి అన్నారు. ఈరోజు అదే వ్యక్తికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కలిపించారని, అవినీతి కుంభకోణ ఆరోపణలు చేసిన వారికి, రాష్ట్ర బీజేపీ పెద్దలకు ఆడారి ఆనంద్ పెద్ద ఎత్తున ముడుపులు ఇచ్చారేమో అని అనుమానం ఉందన్నారు . ఆర్థిక కుంభకోణాలు చేసి భక్తి శ్రద్ధలతో బీజేపీకి ముడుపులు చెల్లించుకొని కాషాయ కండువా కప్పుకుంటే పాపాలు మాఫీ అయిపోతాయా అని జగన్ మురారి ప్రశ్నించారు.

చైతన్య కాలనీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర – పెందుర్తి: జీవీఎంసీ 94వ వార్డు చైతన్య నగర్ ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని జివిఎంసి జోన్ 8 కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి బి జగన్ మాట్లాడుతూ 2007 నుంచి సుమారు 50 కుటుంబాలు 94వ వార్డులో చైతన్య నగర్ బంటా కాలనీ పైన నివాసం ఉంటున్నారని, వీరులో అత్యధిక మంది బిల్డింగు ఇతర అసంఘటితరంగా కార్మికులు నివాసం ఉంటున్నారన్నారు. ఇప్పటికే అనేకసార్లు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. గత 15 రోజుల నుండి నీరు లేక కనీస అవసరాలు తీర్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే జోక్యం చేసుకొని వారికి తాత్కాలికంగా వాటర్ ట్యాంకు ద్వారా నీరు పంపించాలని అలాగే శాశ్వత పరిష్కారం కోసం బోర్ వెల్ లేదా పైప్ లైన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు వెంకట లక్ష్మీ, బి.వెంకటరావు, జోన్ నాయకులు కె.అప్పలనాయుడు, సురమ్మ, ప్రసాద్, లక్ష్మి, ప్రభుదేవా రాజు తదితరులు పాల్గొన్నారు.

సురవరం మృతి వామపక్షాలకు తీరని లోటు

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్షాలకు తీరని లోటని మాజీ వీసీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ సభ్యులు ఆచార్య కెయస్ చలం తెలిపారు. సురవరం ఉన్నత విద్యా వంతుడని, ఆయన మృతి జాతీయస్థాయిలో వామపక్షాలకు తీరని లోటు అన్నారు. అల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరమ్‌లోకి తనను తీసుకువచ్చింది సురవరం అన్నారు. యూపీఎస్సీ సభ్యునిగా ఢిల్లీలో కలిసేవారమని, అనేక అంశాలపై చర్చించే వారమన్నారు.

కలెక్టరేట్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్లో శనివారం ఉదయం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్ సారథ్యంలో అధికారులు, సిబ్బంది పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించటంతో పాటు, దోమలు వ్యాప్తి చెందకుండా, అపరిశుభ్ర వాతావరణం లేకుండా మందులను పిచికారీ చేశారు. నీటి నిల్వ ఉండే ప్రాంతాలను, మురుగు నీటి కాలువలను శుభ్రం చేశారు. అనంతరం డీఆర్వో భవానీ శంకర్, ఇతర సెక్షన్ల అధికారులు, సిబ్బంది అంతా ఒకచోట చేరి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధనలో తమ వంతు కృషి చేస్తామని ప్రమాణం చేశారు.

ఘనంగా టంగుటూరి జయంతి

విశాలాంధ్ర – విశాఖ క్రైమ్: టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని పురస్కరించుకుని నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మస్థైర్యానికి నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు టంగుటూరి అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం సమస్తమూ త్యాగం చేసిన దేశభక్తుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, ఆర్మడ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి, "ఆంధ్రా కేసరి"గా పేరుగాంచిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో శనివారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి సమాచార శాఖ ఉపసంచాలకులు కె సదారావు, సహాయ సంచాలకులు దున్న రమేష్, సెట్విస్ సీఈవో పివిఎన్ సత్యనారాయణలతో కలసి పూలమాలాలంకరణ చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ఓ డి.నారాయణరావు, సెట్విస్ సూపరిండెంట్ సుధాకర్, ఏపీఆర్ఓ శ్రీనివాసరావు, పిఆర్ఓ కిషోర్, ఏవీఎస్ కె.వెంకట్రావు, సమాచార శాఖ కార్యాలయ సిబ్బంది, సెట్విస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను శనివారం కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ మేరకు మీటింగు హాలులో ఏర్పాటు చేసిన టంగుటూరి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్లో వివిధ విభాగాల అధికారులు, సూపరింటెండెంట్లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన కృషి, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చూపిన పరిపాలనా దక్షతను గుర్తు చేసుకున్నారు. ఆయన సమాజానికి అందించిన సేవలను కొనియాడారు.

మేయర్ పీలా చొరవతో దొగ్గవానిపాలెం కాలనీకి సిమెంట్ రోడ్లు

విశాలాంధ్ర – పెందుర్తి: నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తన సొంత 96వ వార్డు పరిధిలోని దొగ్గవానిపాలెం కాలనీలోని అన్ని వీధుల్లోను సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కారణంగా వీధుల్లోని రోడ్లన్నీ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోగా సమస్యను, స్థానిక నాయకులు, కాలనీవాసులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే మేయర్ స్పందించి సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. దీనిలో భాగంగా గత వారం రోజుల నుండి దొగ్గ వానీపాలెం కాలనీ వీధుల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. శనివారం ఉదయం టిడిపి వార్డు అధ్యక్షులు పెంటకోట రాజేంద్రప్రసాద్, టిడిపి యువ నాయకులు పీలా జితేంద్ర, కాలనీ నాయకులు వానపల్లి సత్యనారాయణ, వానపల్లి నర్సింగరావు, బొండపల్లి గౌరీ శంకర్, మునస వెంకటేష్, మునస శ్రీను, రాడి రమేష్, పెంటయ్య, కనకరాజు, అప్పలరాజు తదితరులు కాలనీలో పర్యటించి రోడ్డు పనులను పరిశీలించారు. అదికారులతో మాట్లాడి నాణ్యతగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందుల నుండి విముక్తి కలిగించాలని సూచించారు. మరోవైపు కాలనీలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణం పట్ల దొగ్గవానిపాలెం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసారు. తమ కష్టాలపై వెంటనే స్పందించిన మేయర్ పీలా శ్రీనివాసరావుకు వారు కృతజ్ఞతలు తెలియచేసారు.

స్త్రీ శక్తితోనే మహిళల్లో ఆర్థికస్వావలంబన

దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ సీతంరాజు

విశాలాంధ్ర బ్యూరో– విశాఖపట్నం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతని మహిళల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆర్థికస్వావలంబన కోసం ఈనెల 15వ తేదీన స్త్రీశక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను ప్రవేశపెట్టి దేశంలోనే అత్యుత్తమ ప్రజానాయకుడిగాను, పాలనాదక్షుడు గాను పేరొందారని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి,ఎన్టీఆర్ వైద్య సేవ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. ఎన్నికల్లో కూటమి పార్టీలు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సర్వీసులపై వారికి అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం 35వ వార్డు పండావీధిలో దక్షిణ నియోజకవర్గంలోని 14 వార్డులకు చెందిన మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశానికి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మహిళలు బస్సులో నిలబడి ప్రయాణించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒకటి,రెండు నెలల్లో 1700 కొత్త పోస్టులను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా విశాఖపట్నం రూరల్ ప్రాంతాల నుండి వ్యాపారాల కోసం విశాఖపట్నం వస్తున్న మహిళలకు ఉచిత బస్సు సర్వీసుల వల్ల నెలకు 3000 రూపాయలకు పైగా ఆదా జరుగుతోందని ప్రతి మహిళ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, ఉరికిటి నారాయణరావు, కోడూరు అప్పల రత్నం, గొలగాని వీరారావు, గోడె నరసింహాచారి, 35వ వార్డు టిడిపి అధ్యక్షులు బుచ్చ రాముదెడ్డి, సీఎం రమణ, మైనార్టీ నాయకులు అబ్దుల్ చిన్న రహమాన్, మహిళా నాయకులు కేదారి లక్ష్మి, పద్మావతి, శ్రీదేవి, బుచ్చ కాంతమ్మ, రాధమ్మ చంద్రావతి, మునెమ్మ, వెంకటరత్నం, సూరాడ రాజేశ్వరి,విల్లూరి చక్రవర్తి ఎర్నాకుల జగదీశ్వరరావు, వలిశెట్టి తాతాజీ,నాయని నాగభూషణం, నాయని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విశాఖపట్నం
పేజి : 3
ఆదివారం 24, ఆగస్టు 2025

ఎపీఎల్ సీజన్ -4 మ్యాచ్ చూసేందుకు భారీగా తరలివచ్చిన ప్రేక్షకులు

విశాలాంధ్ర - పీఎం పాలెం: వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ - సీజన్ 4 ఫైనల్ మ్యాచ్ క్యాపిటల్ అమరావతి రాయల్స్, తుంగభద్ర వారియర్స్ మధ్య జరిగింది. శనివారం సాయంత్రం జరిగిన ఈ మ్యాచ్ ను వీక్షించేందుకు ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరైయ్యారు స్టేడియంలో అన్ని గ్యాలరీలు దాదాపు ప్రేక్షకులతో నిండిపోయాయి. క్యాపిటల్ అమరావతి రాయల్స్ వర్సెస్ తుంగభద్ర వారియర్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆసక్తిగా తిలకించారు.

యాక్సిస్ బ్యాంకుపై మున్సిపల్ అధికారులకు ఎందుకంత ప్రేమ..

ఏఐటీయూసీ నేత పడాల రమణ ప్రశ్న

విశాలాంధ్ర - విశాఖ సిటీ: యాక్సిస్ బ్యాంక్‌పై ప్రభుత్వానికి ఎందుకంత ప్రేమో తెలియజేయాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు పడాల రమణ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న దాదాపు 3 లక్షల మంది పైచిలుకు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల , పర్మనెంట్ ఉద్యోగ కార్మికుల ఖాతాలు ప్రభుత్వ బ్యాంకులైన ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ తదితర వాటిల్లో వేతనాలను ఇప్పటివరకు గడిచిన అన్ని ప్రభుత్వాలు జీతభత్యాలు వేసే వారిని ఇప్పుడు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం వీరందరి ఖాతాలను అంటే దాదాపు నాలుగు లక్షల ఖాతాలను ప్రైవేట్ కార్పొరేట్ బ్యాంక్ అయినటువంటి యాక్సిస్ బ్యాంకుకు ద్వారా చెల్లిస్తామని సర్క్యులర్ జారీ చేయడం వెనుక ప్రభుత్వ బ్యాంకులపై ఉన్న ద్వేషం యాక్సిస్ బ్యాంకు పై ఉన్న ప్రేమ ఏంటో ఈ ప్రభుత్వం జవాబుదారితనంగా బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు సంబంధించి సహజమరణాలకు ప్రమాదం బారినపడి మరణించిన ఉద్యోగ కార్మికులకు కార్మిక సంఘాలుగా పోరాడి జీవో నెంబర్ 26 తెచ్చుకొని ఎక్స్గ్రేషియా సాధించుకుంటే వాటికి తూట్లు పొడిచేలా యాక్సిస్ బ్యాంకులో అధికమైన ఎక్స్గ్రేషియా చెల్లిస్తారని భారీ ఇన్సూరెన్స్ లు ఉన్నాయని ప్రభుత్వమే ఉద్యోగ కార్మికుల ఖాతాలను మళ్లించేందం చూస్తుంటే ఈ ప్రభుత్వ పెద్దల షేర్లు ఏమైనా యాక్సిస్ బ్యాంకు లో ఉన్నాయా లేక ప్రభుత్వం తన ఉద్యోగ కార్మికుల బాధ్యతలను తగ్గించుకునే ప్రయత్నం చేస్తుందా అని అనుమానం వ్యక్తం అవుతుందని వారన్నారు. ఏకంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో సి డి ఎం ఏ తప్పనిసరిగా మున్సిపల్ కార్మికులు యాక్సిస్ బ్యాంకులో ఖాతాలు తెరవాలని కమిషనర్లకు ఆదేశాలు జారీ చేయడాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అభ్యంతరం వ్యక్తం చేస్తుందన్నారు .యాక్సిస్ బ్యాంక్ విధివిధానాలలో గతంలో ఆర్బిఐ కొన్ని రద్దు చేసిందని, యాక్సిస్ బ్యాంకులో ప్రస్తుతం జీరో అకౌంట్ లో ఓపెనింగ్ చేసిన రానున్న కాలంలో మంత్లీ చార్జెస్ పేరుతోనూ లేదా కార్మికులు మరణిస్తే మూడు నెలల వరకు మాయా పైసా ఎక్స్గ్రేశాలు రావని ఇందులో ప్రతి ఒక్కరు అక్షరాసులే అయ్యుండాలని నిబంధనలు ఉన్నాయని మున్సిపల్

కార్మికులు చాలావరకు నిరక్షరాస్యులుగా ఉన్నారని నగర పంచాయతీలలో వీరి అకౌంట్లు ప్రధాన పట్టణాలు నగరాలలో ఉన్న ఈ బ్యాంక్ బ్రాంచ్ వేతనాలలో టెక్నికల్ ఇష్యూస్ పేరుతో ఏవైనా సమస్యలు వస్తే నివృత్తి చేసే నాధుడే ఉండడని వారన్నారు. ప్రభుత్వ బ్యాంకుల జాతీయకరణ కోసం ఉద్యోగ కార్మికులతో పాటు ప్రజలు ఆనాడు పోరాటాలు చేసి బ్యాంకులో జాతీయకరణను సాధించుకున్నారని నేడు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గతం మరిచిపోయి కార్పొరేట్ బ్యాంకులను ఎందుకు ఆలింగనం చేసుకుంటుందో తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వ బ్యాంకుల పరిరక్షణ కోసం ఉద్యోగ కార్మికుల భద్రత కోసం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భవిష్యత్ పోరాటాలను తీసుకుంటుందని వారు సందర్భంగా తెలియజేశారు.

30, 31 తేదీల్లో బీజేపీ స్ఫూర్తి కార్యక్రమం

విశాలాంధ్ర - ఆనందపురం: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్ పిలుపుతో భారతీయ జనతా పార్టీ ఆనందపురం మండలంలో వెల్లంకి బిజేపి పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా ఓబీసీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆనందపురం మండలంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ పల్లి శ్రీనివాసులు నాయుడు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన పైడిరాజు, కోరుకొండ శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పోతిన ప్రసాద్ విచ్చేసిన సమావేశంలో మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు ఇల్లిపిల్లి వెంకట్ (వర్షం వెంకట్), బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు వి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు పిల్లా విజయ, జిల్లా కార్యవర్గ సభ్యులు మీసాల రాము నాయుడు పాల్గొన్నారు. ఈ యొక్క స్ఫూర్తి కార్యక్రమంకు సంబంధించిన కరపత్రాలను కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ "స్ఫూర్తి" కార్యక్రమం ఆగస్ట్ 30,31 తేదీలన సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం" అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తి ప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు గండ్రెడి వెంకట రావు, అడ్డూరు సురేష్,పోతిన జీవన్ సంతోష్,మాద బత్తుల బుజ్జి,సుధాకర్ వర్మ, కె.వి.ఎన్.కృష్ణారావు, మల్లరాపు కృష్ణ, పిల్లా సూర్యనారాయణ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

గణపతి మండపాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - కొమ్మాది: వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి పొందాలని పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. పీఎం పాలెం పీఎస్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు, డీజే నిర్వాహకులు పోలీసులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పందిర్లకు 11 రోజులకు మించి అనుమతులు ఇవ్వబడవని, పర్యావరణానికి హాని కలిగించే ఎటువంటి కార్యక్రమాలు సహించబోమని స్పష్టం చేశారు. చవితి మండపాలలో డీజేలు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాలలో "డాన్స్ బేబీ డాన్స్", అసాంఘిక నృత్యాలు, డీజే డాన్సులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు లేవని తెలిపారు. మండపాలలో కూడా సాధారణ శబ్దం వచ్చే చిన్నపాటి మైకులు మాత్రమే వాడుకోవచ్చని నిర్వాహకులకు సూచించారు. వినాయక మండపాలలో, ఊరేగింపులలో, నిమజ్జనం సమయాలలో డీజే సాంగ్స్ వాడటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, మండపాల కోసం https://ganeshutsav.net వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తులో నిర్వాహకులు - చిరునామా, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు, నిమజ్జనం తేదీ, నిమజ్జనం కోసం ఉపయోగించే వాహనం వంటి వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. అదనంగా, పోలీసులు మండప ప్రాంతాన్ని పరిశీలించి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఎన్‌ఓసీ జారీ చేస్తారని, దాన్ని ఆన్లైన్ నుంచే డౌన్‌లోడ్ చేసుకుని మండప ఏర్పాట్లు చేసుకోవచ్చని తెలిపారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయరాదని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు..

ఈ నెల 25న అల్పపీడనం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఈ నెల 25న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది.వాయవ్య బంగాళాఖాతంలోని ఒడిశా-ప.బెంగాల్ తీరాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో 26, 27 తేదీల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఇటీవలే ఓ తుఫాను వారం రోజులు పాటు ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. మళ్లీ తుఫాను వార్త అటు రైతుల గుండెల్లో ఆందోళనకు గురి చేసింది.

ప్రైవేటు దేవాలయ అర్చకులకు గౌరవ వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర - కొమ్మాది: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత. మంగళగిరి టిడిపి పార్టీ ప్రధాన కార్యాలయంలో బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్,ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ను ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం తరఫున మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు

తెలియజేశారు. ముఖ్యముగా ప్రైవేట్ దేవాలయ అర్చకులకు, పురోహితులకు ఉపయుక్తమైన పథకాలకు కృషి చేయాలని,అర్చక పురోహితులకు బీమా సౌకర్యం కలిపించాలని, ప్రవేట్ దేవాలయ అర్చకులకు గౌరవ వేతనం వచ్చే విధంగా కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగలేటి సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర ప్రగడ విజయకుమార్ రాజా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధికారుల కాళిదాసు, విశాఖ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల కామేశ్వర శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కళాశాల యాజమాన్యం

విశాలాంధ్ర - ఆనందపురం: విద్యార్థుల భవిష్యత్తుపై కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆశపడి పిల్లలను కార్పొరేట్ కళాశాలలో చేర్చినా, అక్కడి సిబ్బంది నిర్లక్ష్య ధోరణి వల్ల విద్యార్థులు విద్యపై ఆసక్తి కోల్పోతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. సోంపేట మండలం కొర్లం గ్రామానికి చెందిన మల్లీనా ఆకాంక్ష బోయపాలెం నారాయణ ఉమెన్స్ కళాశాలలో ఇంటర్ బైపిసి ఫస్ట్ ఇయర్‌లో చేరింది. అయితే, చేరిన కొద్ది నెలల్లోనే కళాశాల వాతావరణం, సిబ్బంది నిర్లక్ష్యం తట్టుకోలేకపోయి మానసిక ఆందోళనకు గురై తన సొంత ఊరికి వెళ్లిపోయింది. ఇప్పటికే 75 వేల రూపాయలు ఫీజు చెల్లించినప్పటికీ, బదిలీ సర్టిఫికేట్ (టీసీ) ఇవ్వకుండా కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కళాశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, తమ కుమార్తెను వేరే కళాశాలలో చేర్చుకునే అవకాశం కల్పించాలని, అడ్మిషన్ రద్దు చేసి వెంటనే టీసీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతూ, విద్య పేరుతో వసూలు చేసే కార్పొరేట్ కళాశాలల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని" తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మహర్తి రాజమ్మకు ఎమ్మెల్యే పంచకర్ల నివాళులు

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి వెంకటాద్రిపై గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు మహర్తి రామాంజనేయులు మాతృమూర్తి రాజమ్మ శనివారం కన్నుమూసారు. ఈ సమాచారం తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళు లర్పించారు. పెందుర్తి ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేశ్ బాబు, రాష్ట్ర గవర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వర రావు, పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయితే సింహాచలం నాయుడు, పెందుర్తి మాజీ మార్కెటింగ్ చైర్మన్ వేగి దివాకర్, సీనియర్ నాయకులు ఆళ్ల రాము, జనసేన నాయకులు ఆర్ఎస్ నాయుడు సహా పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు రాజమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళు

లర్పించారు. ఎమ్మెల్యే రమేశ్ బాబు, రాజమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

స్టేడియం పరిసరాలను సందర్శించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - ఆనందపురం: జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 30వ తేదీన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల జనసేన నాయకులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా విశాఖలో సభను ఏర్పాటు చేయడం చాలా శుభపరిణామని జనసేన నాయకులు తెలిపారు. అందులో భాగంగా విశాఖ జీవీఎంసీ క్రికెట్ స్టేడియం, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డైరెక్టర్ , భీమిలి జనసేన ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకుభీమిలి జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు ఆధ్వర్యంలో సందర్శించారు. బివి కృష్ణయ్య, శ్రీకాంత్ రెడ్డి, నక్క శ్రీధర్, వెన్ని బంగారు నాయుడు, భీమిలి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, వేములవలస ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్రౌతు నాగరాజు,పడగల గురునాయుడు మార్కెట్ డైరెక్టర్ ఉపాధ్యక్షులు గొలగాని గోవింద్ బాలు, కిలారి రమణ, పద్మనాభం కోపరేట్ బ్యాంక్ డైరెక్టర్, ముద్దాడ సూరప్పుడు గురునాథ్, చిన్న, సత్తిబాబు, వెన్ని శంకర్, నాని, లోడగల సురేష్, తదితరులు పాల్గొన్నారు.